# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది: 19.02.2020(బుధవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXXI/13/2020 తేది:14.02.2020

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 25-33 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 13-22 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 32-37 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18-23 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

**వరి**

- వరిలో కాండంతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు, ఎకరానికి 8 కిలోల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4G గుళికలు లేదా 4 కిలోల క్లోరాంట్రానిలిప్రోల్ 0.4 % గుళికలను పలుచగ నీరు వుంచి వేయవలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గితెగులు సోకుటకు అనుకూలం. తెగులును గమనించినచో నివారణకు ఎకరానికి 0.6 గ్రా. ట్రైసైక్లోజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రోథయోలేన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ మందును లీటరు నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- రబి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 12 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - ఎమమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా థైమేమిథాక్సాన్ 9.5% + లామ్డాసైహలోత్రిన్ 12.6% - 0.5మి.లీ. లేదా క్లోరాన్ట్రినిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు గమనించినట్లైతే నివారణకు, 20-25 రోజుల మధ్య కార్బోఫ్యురాన్ 3G గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్క సుడులలో వేయాలి.

**వేరుశనగ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలు వేరుశనగలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు, 2.0 గ్రా. మ్యాంకోజేబ్ + కార్బండజిమ్ లేదా క్లోరోథలోనిల్ 2.0 గ్రా. లేదా టేబ్యుకోనజోల్ 1.0 మి.లీ. లేదా కార్బండజిమ్ 1.0 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థుతులు వివిధ కూరగాయ పంటలలో బూడిద తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1.0 మి.లీ. కేరాతేన లేదా 2 మి.లీ. హెక్షకొనజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థుతులలో అన్ని కూరగాయలలో ఆకు మచ్చ తెగులు సోకే సూచనలున్నాయి. ముందు జాగ్రత్తగా కార్బండజిమ్ 1.0 గ్రా. లేదా సాఫ్ 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- మిరపలో తామర పురుగులు మరియు నల్లి ఉదృతి గమనించినట్లయితే నివారణకు, 1.5 గ్రా. డిఫెన్థయూరాన్ లేదా 2 మి.లీ. క్లోర్ఫినాపిర్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మామిడి**

- మామిడిలో తేనె మంచు పురుగు, పిండి నల్లి మరియు పొలుసు పురుగుల ఉధృతి గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - గొర్రెలలో చిటుకు, మసూచి వ్యాధి మరియు PPR సోకుటకు అనుకూలం. వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 19.02.2020 (Till Wednesday morning)**

**BulletinNo.XXXI/13/2020** **Dt:14.02.2020**

During last three days mainly dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 25-33$^0$C and 13-22$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, mainly dry weather may prevail over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 32-37$^0$C and 18-23$^0$C respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

**Rice**

- Incidence of stem borer is noticed in rice. To control, apply Cartap Hydrochloride 4 G granules @ 8 kg or Chlorantriniliprole 0.4% granules @ 4 kg per acre.
- Prevailing weather conditions are congenial for the incidence of Blast disease in rice. To control, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water twice in 10-15 days interval.

**Maize**

- Incidence of Fall Armyworm (*Spodoptera Frugiperda)* is noticed in Rabi Maize crop. To control,
  - Poison baiting with Thiodicarb (mix 10kg rice bran + 2 kg jiggery + 2-3 liters of water; keep the mixture for 24 hours to ferment and add 100 g Thiodicarb just half an hour before the application in the field). The bait application should be done into the whorl of the plant.
  - Spray Emamectin benzoate @ 0.4 g/liter (@80g/acre) or Chlorantriniliprole @ 0.3 ml (@60ml/acre) per liter of water into the whorl of the plant.
- If incidence of stem borer is noticed between 20-30 days old crop, apply Carbofuran 3G @ 3 kg per acre in whorls of the plant.

**Groundnut**

- Prevailing weather conditions are congenial for incidence of leaf spot disease in Groundnut. To control, spray Mancozeb + Carbendazim @ 2.0 g or Chlorothalonil @ 2.0 g or Tebuconazole @ 1.0 ml or Carbendazim @ 1.0 g per litre of water.

**Vegetables**

- Incidence of Shoot and Fruit Borer is noticed in Brinjal. To control,
  - Installation of pheromone traps to monitor the fruit and shoot borer
  - Clip the infested shoots and destroy
  - Spray Profenophos @ 2 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water
- If the incidence of Spodoptera is noticed in vegetable crops. To control, spray Novaluron @ 1.25 ml per liter of water.

- Prevailing weather conditions are congenial for the incidence of Powdery Mildew disease in vegetables. To control spray Wettable Sulphur @ 3.0 g or Kerathen @ 1.0 ml or Hexaconazole @ 2 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of leaf spot disease in Vegetables. To control spray Carbendazim @ 1.0 g or SAAF @ 2.0 ml per liter of water.

**Chillies**

- If the incidence of Thrips and Mites are noticed in Chillies. To control, spray Diafenthiuron @ 1.5 g or Chlorfenapyr @ 2 ml per liter of water.

**Mango**

- Incidence of Hoppers, Mealy Bugs and Scale Insects are noticed in Mango. To control, spray Dimethoate @ 2 ml per liter of water.

**Livestock**

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - ET, sheep pox and PPR in Sheep. To prevent the diseases, vaccinate the animals
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in livestock. To prevent the diseases, vaccinate the animals

**Principal Scientist (Agro)& Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**